ఎనిమిది మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 8 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొనకనమిట్ల మండలంతో పాటు దొనకొండ మర్రిపూడి మండలాల నుంచి వచ్చిన మహిళలకు డాక్టర్ సురేఖ డాక్టర్ బాలయ్యలు కూని ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ కు.ని ఆపరేషన్ చేసుకున్న మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న పారితోషకం వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అ ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

'హెల్త్ అండ్ ఫిట్నెస్'పై అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు : నవయుగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సెయింట్ థెరిస్సా హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం, హెల్త్ అండ్ ఫిట్నెస్ మీద అవగహన కార్యక్రమం జరిగింది. కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు వారి సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో స్కూలు విద్యార్థులతో పాటు చుట్టుపక్కల ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ జేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్కూలు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మానవసేవలోనే మానవత్వం ఉందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన స్కూల్ కరస్పాండంట్ ఫాదర్ డి.ఎస్.పాల్ మాట్లాడుతూ నవయుగ ట్రస్టు వారు గత కొన్నేళ్లుగా సేవాభావంతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

భాస్కర్‌రెడ్డికి ఉగ్ర నివాళి

విశాలాంధ్ర-పామూరు : మేజర్ పంచాయతీలో శానిటరీ మేస్త్రిగా విధులు నిర్వహిస్తున్న సిద్ధవటం భాస్కర్‌రెడ్డి గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరిలు భాస్కర్‌రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్‌బాబు, పందిటి హరీష్, డోలా శేషాద్రి, పాలపర్తి వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి, షేక్ గౌస్ బాషా, కవులూరి కాజా రంతుల్లా, భాస్కర్‌రెడ్డి ప్రార్థన దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

టీడీపీ నేత చిరంజీవికి నివాళి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : టీడీపీ సీనియర్ నేత గ్రామ మాజీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, తండ్రి కనగాల చిరంజీవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఉప్పుగుండూరు మార్కెట్ యార్డు వద్ద దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఒంగోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు, మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, టిడిపి సీనియర్ నాయకులు గుమ్మడి సాయిబాబా, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తేల మనోజ్, పలువురు ముఖ్యులు ఈ కార్యక్రమానికి హాజరై చిరంజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించారు. చిరంజీవి రెండో కుమారుడు గ్రానైట్ వ్యాపారంలో స్థిరపడ్డారు. బయట కుటుంబ సభ్యులను వీరు పరామర్శించారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థల విద్యార్థుల ఆధ్వర్యంలో 25 కేజీల ధాన్యం, 5 కేజీల కందిపప్పు, 5 లీటర్ల నూనెను గిద్దలూరులోని సంజీవని ఫ్యూచర్ హెల్ప్ చారిటబుల్ ఫౌండేషన్ నందు పంచినట్లు స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్‌రెడ్డి తెలిపారు. ద్వారా తమ పిల్లలలో సేవాభావం పెంపొందించడమే ముఖ్యఉద్దేశం అని ప్రిన్సిపల్ పేర్ల సుస్మితారెడ్డి తెలియజేశారు. మాగులూరి శ్రీకాం త్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు, అమరావతి స్కూల్ కరస్పాండెంట్ గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

సీఎన్జీ సెగ్మెంటులోకి టయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర - ఒంగోలు : తన కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) సీఎన్జీ సెగ్మెంట్లోకి ప్రవేశించినట్టు టీకేఎం సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. తద్వారా టయోటా గ్లాంజాస్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తుందన్నారు. కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ, చౌకైన ఆప్షన్లను అందిస్తుందని, టయోటా ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలపై స్పష్టమైన దృష్టి సారిస్తుందన్నారు. తాము అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్లు టయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం సీఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నామని చెప్పారు.

25న ఢిల్లీకి విద్యార్థి యువత తరలి రావాలి

- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు జి.ఈశ్వరయ్య పిలుపు
- చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈశ్వరయ్య తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 25న ఢిల్లీకి పెద్ద ఎత్తున విద్యార్థి యువత తరలిరావాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన పార్లమెంట్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జి ఈశ్వరయ్య ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఈపి) నిలిపి వేయాలని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలని, ప్రకాశం జిల్లాలోని యూనివర్సిటీకి నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానమైన డిమాండ్లతో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఢిల్లీలో కదం తొక్కడానికి సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. కేంద్రంలో అధికారంలో నరేంద్ర మోడీ మెడలు వంచాలి అంటే ఈ దేశంలోని విద్యార్థి యువత మరో స్వాతంత్ర ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసి ఉన్న ఉద్యోగాలు పీకేసారని విమర్శించారు.నరేంద్ర మోడీ మాటలు నమ్మి దేశంలో యువత పెద్ద ఎత్తున ఆయనకు పట్టం కడితే దేశ యువతను నట్టేట ముంచిన ఘనత నరేంద్ర మోడీదే అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యార్థుల్లో మతోన్మాద ఆలోచనలు మూఢనమ్మకాల వైపు తీసుకుపోయే విధంగా నూతన విద్యా విధానం ఎన్ఈపి ఉందని విమర్శించారు. నరేంద్ర మోడీ ఆటలు కట్టాలంటే రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థి యువత పెద్ద ఎత్తున ఈనెల 25వ తేదీన ఢిల్లీలో జరిగే పార్లమెంటు ముట్టడికి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని ఆయన కోరారు.ఈ గోడ పత్రిక ఆవిష్కరించిన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పురిని రాంబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వాసు, చరణ్, గని రమేష్ పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవాధ్యక్షులు అందె నాసరయ్య అన్నారు. గురువారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవనం నుండి ఆటో వర్కర్స్ వారు ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో ఆఫీస్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అందె నాసరయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్లో భారీగా ఆటో మోటార్ వాహనాలకు జరిమానా ఎక్కువగా విధిస్తున్నారని, జీవో నెంబర్ 21 వెంటనే రద్దు చేయాలని అన్నారు. అక్రమంగా విధించిన ఈ చలానాలు వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ మధ్యకాలంలో పెరిగిన బస్సు చార్జీలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరను మరియు విద్యుత్ చార్జీలను తగ్గించాలన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకరర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఏలూరి వెంకట్‌రెడ్డి ఎస్‌కె కాశిం, రమణ, శ్రీను పాల్గొన్నారు.

డ్రెయినేజీలు నిర్మించాలని వినతి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి కొండ కింద కాలనీలోని గృహాలకు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కనిగిరి నగర పంచాయతీ కమిషనర్ డివిఎస్ నారాయణరావుకు గురువారం కాలనీ వాసులు వినతిపత్రం సమర్పించారు. బీసీ కాలనీ కొండ ప్రాంతం కావడంతో వర్షాలు కురిసినప్పుడు నీరు సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఇండ్లలోకి నీరు చేరుతున్నది. ఇటీవల కాలం కురిసిన వర్షాల వల్ల ఒక ఇంటి గోడ కూలిపోవడం జరిగిందిని వివరించారు. దీంతోపాటుగా విష సర్పాలు కూడా ఇండ్లలోకి రావటం జరుగుతున్నది. కావున వర్షం పడినప్పుడల్లా బీసీ కాలనీ ప్రజలు భయపడుచున్నారు. ఇటీవల కాలంలో గడప గడపకు కార్యక్రమంలో శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ త్వరలో మీకు డ్రైనేజీ సౌకర్యం కల్పిస్తానని కూడా హామీ ఇచ్చారని తెలిపారు. కావున బీసీ కాలనీకి త్వరగా డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని బీసీ కాలనీ ప్రజలు వినతిపత్రం రూపంలో కమిషనర్ డివిఎస్ నారా యణరావుకు సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ బీసీ కాలనీ ప్రజలకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరావాలి, షేక్ ఇస్మాయిల్, పి సోమేష్, భాషా తదితరులు పాల్గొన్నారు.

చీరాల సురేష్ మహల్‌లో జెట్టి చిత్ర బృందం సక్సెస్ మీట్

కార్యక్రమంలో మాట్లాడుతున్న డైరెక్టర్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-చీరాల : జెట్టి సినిమా ఎక్కువ శాతం చీరాల పరిసర ప్రాంతాల్లో తీసామని ఈ సినిమా చూసిన సినీ ప్రముఖులు అందరూ బాగా తీశావని, సినిమా బాగుందని పశంసించారని, ఈ సినిమాలో పనిచేసిన వారందరూ కొత్త నటీనటులు అయినప్పటికీ బాగా నటించారని జెట్టి సినిమా దర్శకుడు సుబ్రహ్మణ్యం అన్నారు. చీరాల సురేష్ మహల్‌లో జెట్టి చిత్ర బృందం విజయోత్సవ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జెట్టి సినీనటుడు జాలయ్య చౌదరి మాట్లాడుతూ జెట్టి సినిమా తీసిన దర్శకునికి, నిర్మాతకు, రచయితకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని, నాకు మంచి పాత్ర ఇచ్చారని, నేను దానికి పూర్తి స్థాయిలో న్యాయంచేశానని అన్నారు. ఈ సినిమా చూసిన సినీ ప్రముఖులు తెలుగు ఇండస్ట్రీకు కావలిసిన నటీనటులు అందరూ ఇందులో ఉన్నారని, చాలా మంచి సినిమా తీశారని ప్రశంసించారని, మా సినిమా హౌస్ ఫుల్ బోర్డ్ పెట్టకపోయిన, సినిమా చూసిన ప్రేక్షకులు హాలు నుండి బయటకు వచ్చి మంచి సినిమా చూశామని, సినిమా బాగుందని అంటున్నారని మాకు ఆ తృప్తి చాలని అన్నారు. సినిమా రచయిత మాట్లాడుతూ ఈ సినిమాలో నేను రాసిన మాటలు అన్ని మత్యకారుల జీవనవిధానాన్ని చూసి రాసినవేనని, ఈ సినిమా చూసినవారు సంభాషణలు చాల బాగున్నాయని మెచ్చుకున్నారని అన్నారు. చిత్ర నిర్మాత మాట్లాడుతూ మాది చిన్న సినిమా అయినప్పటికీ ప్రేక్షకులు సినిమాను చాలా బాగా ఆదరించారని,సినిమా ఐఎండిబి రేటింగ్ 6.8గా ఉందని, చాలా మంచి సినిమా తీసినందుకు మాకు చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరెన్నో మంచి సినిమాలని మా బ్యానర్లో అందిస్తామని, ఈ సినిమాకు ఇంత విజయం సాధించడానికి కారణమైన ప్రేక్షకులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందంలోని ఇతర నటీనటులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం : ఎంపీడీఓ

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా వనరులు సమకూర్చుకోవాలని ఎంపీడీవో కే కుసుమకుమారి అన్నారు. మండలంలోని పూరిమెట్ల గ్రామంలో సర్పంచి ఓగులూరి రామాంజి అధ్యక్షతన గురువారం చేపల చెరువుకు వేలంపాట నిర్వహించారు. గ్రామంలో గల సర్వే నెంబర్ 335లో 87 ఎకరాల విస్తీర్ణంలో చేపల చెరువులో చేపల పెంచుకొనుటకు 2202-2023 2024-2025 సంవత్సరం వరకు సంబంధించి మూడు సంవత్సరాల వ్యవధిలో చేపల చెరువుకు అంగీకారం కుదుర్చుకున్నారు. ప్రభుత్వ మద్దతు ధర 20 లక్షలు ప్రకటించి పాట నిర్వహించారు. ఈ పాటలో పదిమంది పాట దారులు పాల్గొన్నారు. ఈ వేలం పాటలో పూరిమెట్ల గ్రామానికి చెందిన పల్లె సుబ్బారెడ్డి 26లక్షల 65 వేల 500 రూపాయలకు పాట దక్కించుకున్నాడు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిబంధనలు పాటిస్తూ పాట పాడిన వారికి చేపలు పెంచుకునే వారికి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈవోపిఆర్‌డి పి ఓబులేసు, పంచాయతీ కార్యదర్శి రమేష్, డిజిటల్ అసిస్టెంట్ ఆనంద్, భీమవరం గ్రామ సర్పంచి అనమలమూరి సుజాత, వెంకటరావు, గ్రామస్తులు మీనగ ఏడుకొండలు పాటదారులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా ద్రోణాదుల చెంచులు

ద్రోణాదుల చెంచులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా ద్రోణా దుల చెంచులు ఎన్నిక కావడం జరిగింది. పలువురు బీసీ సంఘాల నాయకులు ఆయనకు గురువారం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెంచులు మాట్లా డుతూ కనిగిరి నియోజకవర్గం పరిధిలోని బీసీల అభివృద్ధి కోసం తన వంతు సాయశక్తుల కృషి చేస్తానని వారి అభివృద్ధిలో తాను భాగస్వామిని అవుతానని వారు తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు జిల్లా అధ్యక్షులకు మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆయన నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సైతం పనిచేస్తున్నారు. కాబట్టి ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని పలువురు నాయకులు ద్రోణాదుల చెంచులకు అభినందనలు తెలియజేశారు.

లివర్ మార్పిడిపై అవగాహన ఉండాలి

– గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ, చెన్నై వైద్యులు డాక్టర్ రజినీకాంత్

విశాలాంధ్ర-ఒంగోలు : చిన్నారులలో లివర్ మార్పిడి శస్త్ర చికిత్సల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ, చెన్నై వైద్యులు డాక్టర్ రజినీకాంత్ పచ్చా అన్నారు.స్థానిక కెబి రెస్టారెంట్‌లో గురువారం గ్లెనిగల్స్ గ్లోబల్ హాస్పిటల్ చెన్నై ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో 100 మంది చిన్నారులకు లివర్ మార్పిడి శస్త్ర చికిత్సలు 100 శాతం విజయవంతంగా నిర్వహించినందుకు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం చిన్నారులలో లివర్ సమస్య అంటే దాదాపు చనిపోయినట్లుగానే భావించే వారన్నారు. కాని నేడాపరిస్థితి లేదన్నారు. లివర్ సమస్య కేవలం పెద్దవారిలో మాత్రమే కాకుండా పుట్టిన పిల్లల నుండి వస్తున్నాయన్నారు.దీనికి ప్రధాన కారణంగా జన్యుపరమైన లోపాలు, హైపటైటీస్ బి.హైపటైటీస్ సి, వంటి వైరస్‌ల కారణంగా, అలాగే క్యాన్సర్ కారణంగా వస్తాయన్నారు. దీని లక్షణాలు ప్రధానంగా కామెర్లు వచ్చి ఎంతకీ తగ్గకపోవటం, దురద, ఎదుగుదల లేకపోవటం, బ్లీడింగ్ ఆగకపోవటం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. దీనిని ప్రాథమిక స్థాయిలో కనుగొంటే కేవలం మందుల ద్వారా తగ్గించుకోవచ్చన్నారు.లేని పక్షంలో లివర్ మార్పిడి చేయాల్సివస్తుందన్నారు. లివర్ మార్పిడి రక్త సంబందీకుల నుండి తీసుకోబడుతుందన్నారు. లివర్ దానం చేయటం వల్ల ఎటువంటి ఇబ్బంది రాదన్నారు. లివర్‌కు రీసైకిలింగ్ అయ్యే సౌకర్యం ఉందన్నారు. చిన్నారులలో లివర్ సమస్య వస్తే దానికి శాస్వత పరిష్కారం లివర్ మార్చటమేనన్నారు. తమ హాస్పిటల్ నందు 5నెలల వయసు ఉన్న చిన్నారులకు, 4.2 కేజీల బరువు వున్న చిన్నారులకు లివర్ మార్పిడి విజయ వంతంగా చేశామన్నారు. 20 మంది డాక్టర్ల పర్యవేక్షణలో,50 మంది నర్సులతో ఒక్కో లివర్ మార్పిడి చికిత్స 12 నుండి 14 గంటల సమయం వరకు తీసుకుంటుం దన్నారు. చాలా క్లిష్టమైన, ఖర్చుతో కూడుకున్న ఈ చికిత్సకు ముందుగా ధైర్యం కావాలన్నారు. ఇప్పటి వరకు డోనర్స్ సహాకారంతో, సిఎం రిలీఫ్ ఫండ్‌తో 7గురికి పూర్తిగా ఉచితంగా లివర్ మార్పిడి చేయటం జరిగిందన్నారు. లివర్ మార్పిడిపై అవగాహన ఉంటే ఎటువంటి సమస్యలేకుండా చికిత్స చేయించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. ఈసమావేశంలో గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ యాజమాన్యం తరఫున వాకా భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో గురువారం విలేజ్ ఫోర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విలేజ్ ఫోర్స్ టీం అధ్యక్షుడు శశి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు సీఐ ఫిరోజ్ హాజరయ్యారు. విలేజ్ ఫోర్స్ టీం అధ్యక్షుడు శశి కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని రోడ్డును అధిగమించేటప్పుడు రెండు వైపులా చూస్తూ రోడ్డును అధిగమించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. అర్హత లేని వయసులో వాహనాలు నడపవద్దని, భవిష్యత్తులో వాహనాలు నడిపే అర్హత కలిగినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు.రోడ్లపై నిర్లక్ష్యము వ్యవహరించి ప్రమాదాల బారిన పడ వద్దన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దేవ ప్రకాశం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పాఠాలు చదువుకోవడంతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. సీఐ ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తును మార్చే సత్తా కలిగిన వారని, మైనర్లు వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. మీ తల్లితండ్రులు బంధువులు మీకు తెలిసిన ఎవరైనా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని చెప్పాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైతే వాహనం నడిపిన వారితోపాటు వాహన యజమానికి కూడా శిక్ష పడుతుందని, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందంటున్నారు. కాబట్టి విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ వంతుగా కీలకపాత్ర పోషించాలన్నారు. తర్వాత విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దేవ ప్రకాశం, ఉపాధ్యాయులు చల్లా రమేష్, కె హైమావతి, వాసం చంద్రశేఖర్, సయ్యద్ అల్లాబకాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి అసభ్యకర ప్రవర్తన
విద్యార్థుల తల్లిదండ్రులు రాస్తారోకో

విశాలాంధ్ర-పొదిలి : నేటి భావితరాలకు మంచి ఆలోచనలతో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవిష్యత్తును దేశ సంరక్షణకు ప్రజలు మేలు కొనేందుకు ఉన్నత భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే కామంతో కళ్ళు మూసుకొని విద్యార్థులతో లైంగికంగా, అసభ్యకరంగా ప్రవర్తించిన తీరు పొదిలి మండలంలోని కంభాలపాడు పంచాయతీలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే మండలంలోని కంభాలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రవికుమార్ విద్యార్థులపై అసాంఘిక ప్రవర్తన ప్రవర్తిస్తున్నాడని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలుపుగా గురువారం రోజు ఒక్కసారిగా విద్యార్థులతో కలిసి వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడిపై ఆందోళన చేశారు. అంతేకాకుండా కర్నూలు ఒంగోలు రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఉపాధ్యాయుడుని వెంటనే సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐ శ్రీహరి సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేయించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తదుపరి ఉపాధ్యాయుడుతో మాట్లాడారు. ఉపాధ్యాయునిపై విచారణ చేపడుతున్నట్లు కేసు నమోదు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా కోర్టు
: మార్కాపురం
G.W.O.P.11/2022

బిట్వీన్ :
గంగిశెట్టి పద్మజ, W/o Late శ్రీనివాస వెంకట సుబ్బారావు, Aged 40 years, హిందూ,R/o D.No: 8-9, పొట్టి శ్రీరాములు స్ట్రీట్, దర్శి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా - Petitioner

Minor Wards:
1. గంగిశెట్టి వెంకటనాగ మహాదేవ్, S/o late శ్రీనివాస వెంకట సుబ్బారావు, వయసు 15 years, దర్శి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా,
2. గంగిశెట్టి దివ్య తేజస్విని, D/o late శ్రీనివాస వెంకట సుబ్బారావు, వయసు 14 years, దర్శి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా

VS

Nill - Respondents

పైన కేసు నందు వాది అయిన గంగి శెట్టి పద్మజ తన పిల్లలు అయిన 1.) గంగిశెట్టి వెంకట నాగ మహదేవ్ మరియు 2.) గంగిశెట్టి తేజస్విని అను వారలు మైనర్లు అయినందున వారి తండ్రి అయిన శ్రీనివాస వెంకట సుబ్బారావు చనిపోయినందున పిల్లలకు మరియు వారికి సంబంధించిన ఆస్తులకు గార్డియన్‌గా డిక్లేర్ చేస్తూ మరియు వారి పోషణ కొరకు మైనర్ల పేరు మీద ఉన్నటువంటి క్రింద తెలిపిన షెడ్యూల్ ప్రాపర్టీ అమ్ముటకు పర్మిషన్ కొరకు మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా కోర్టు, మార్కాపురం నందు పిటిషన్ దఖలు చేసియున్నారు యిందు విషయమై ఏవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేది 18-11-2022 పై కోర్టు ఉదయం 10 గంటలకు స్వయంగాకానీ, వకీలు ద్వారా కానీ హాజరై వారి అభ్యంతరములు తెలుపుకొనవచ్చున లేని యెడల సదరు విషయమై విచారించి తీర్మానం చేయుదురు. షెడ్యూల్ : ప్రకాశం జిల్లా దర్శి సబ్ రిజిస్ట్రార్, దర్శి గ్రామం మరియు మండలం సర్వే నెంబర్ 350/10 గల మెరకపూరలోని య.0-16 సెంట్లు ప్రస్తుతం దర్శి గ్రామంలో చేరిన D No 1-121 గా ఉండి ప్రస్తుత D No.1-193కు ఎదురుగా ఉండబడిన విస్తీర్ణం AC.0.04 సెంట్లు or 193.6 sq yards ఖాళీ స్థలమునకు హద్దులు తూర్పు : 8 లింకుల వెడల్పు గల బాట దక్షిణం : గంగిశెట్టి సుబ్బారెడ్డి గారి ప్రహరి గోడ పడమర : 8 లింకుల వెడల్పు గల బాట ఉత్తరం : అద్దంకి రోడ్ నుండి అయ్యప్పస్వామి గుడికి పోవు బజార్.

Y. విజయ్‌వర్ధన్ అడ్వకేట్,
మార్కాపురం, 9966776653

జీవో 21, ఈ-చలానాలను రద్దు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పీవీఆర్ చౌదరి డిమాండ్
- విజయవంతంగా ఆటో కార్మికుల ధర్నా

ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆటో కార్మికుల పాలిట మరణ శాసనంగా ఉన్న జీవో నెంబర్ 21 ఈ చలానాలను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పివిఆర్ చౌదరి డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల ధర్నా గురువారం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా నాయకులు ఎస్ డి సర్దార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పివిఆర్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఆటోలు మోటార్ వాహనాలపై భారీగా జరిమానాలు విధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ,రాష్ట్ర వ్యాప్తంగా ఆటో అండ్ మోటార్ వాహనాలపై పెండింగ్ లో ఉన్న పోలీస్ ఈ చలానాలు రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న గోతుల రోడ్లను పక్కాగా వేసి ప్రజలు ప్రాణాలకు రక్షణ కల్పించాలని, డీజిలు, పెట్రోలు, వంటగ్యాస్, విద్యుత్, ఇంటి పన్ను, చెత్త పన్నులు రద్దుచేసి ఆటో డ్రైవర్ల కుటుంబ సభ్యులకు జీవన ఉపాధి కల్పించాలని, ఆటో అండ్ మోటార్ వాహనాలపై పెంచిన గ్రీన్ టాక్స్ రోడ్ టాక్స్ టోల్ పంజా ఫీజులు, సిఎన్‌జి గ్యాస్ ధరలను రద్దు చేయాలని, డ్రైవర్లకు మెకానిక్ లకు పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉంగరాల మనోహర్, కార్యదర్శి ఎద్దు రమేష్, కమిటీ సభ్యులు ఇసాక్, శ్రీను, సామ్యూల్, గురవయ్య, పరమేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా డిమార్ట్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఆటో కార్మికులు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు.

'నాడు -నేడు' పనుల పరిశీలించిన 'కదిరి'

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్‌ను కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైసిపీ నాయకులు కదిరిబాబురావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాడునేడు పథకం కింద సుమారు 51లక్షల రూపాయలతో చేపడుతున్న పనులను గురువారం పరిశీలించారు. నాడు నేడు కింద తరగతి గదులలో వేసిన గ్రానైట్ పనులు, అదేవిధంగా మరుగుదొడ్ల నిర్మాణం, వంటశాల ఆదునీకరణ పనులు ఇతర పనులు పరిశీలించి పనులను నాణ్యతాయుతంగా చేయాలని త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా విద్యాశాఖమంత్రి బొత్ససత్యనారాయణ మంజూరు చేసిన సుమారు 20లక్షల రూపాయల ప్రత్యేక నిధుల ద్వారా చేపట్టవలసిన ప్రధానద్వారం నుండి సిమెంట్ రహదారి, ఇతర నిర్మాణాలపై పలుసూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లు, వసతులు, విద్యాబోధన గురించి అడిగి తెలుసుకుని విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కదిరిబాబురావు, ప్రధానోపాధ్యాయుడు యస్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణకుమారి, తహసీల్దార్ వెంకటరెడ్డి అన్నారు. యద్దనపూడిలో ఓటు హక్కు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు తప్పనిసరిని అన్నారు. గ్రామాల్లో ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విష్ణు బిఎల్వోలు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సన్న బియ్యం ఇవ్వాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : విద్యార్థులకు సప్లై చేస్తే బియ్యం సన్న బియ్యం ఇవ్వాలని తహసిల్దార్ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని పూనూరు గ్రామ సచివాలయాన్ని గురువారం యద్దనపూడి తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని ఎం.పీ.పీ ఎల్.ఇ పాఠశాల నందు ఉన్న అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులకు సప్లై చేస్తున్న బియ్యం లావుగా ఉన్నాయని వారికి సన్న బియ్యం ఇప్పించాలని వీఆర్వో కార్యదర్శిలకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యస్.శ్రీనివాసరావు, వీఆర్వో వసంతరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణకుమారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసన్నకుమారి, మహిళా పోలీస్ టాన్య, డిజిటల్ అసిస్టెంట్ మోహన్, అగ్రికల్చర్ అసిస్టెంట్ బాలకృష్ణ, ఏఎన్ఎం ప్రిస్కిల్లా తదితరులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బయ్య మృతికి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి నివాళి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని మీర్జా పేట గ్రామానికి చెందిన చిన్ని వెంకటసుబ్బయ్య అకాల మరణం చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. చిన్ని వెంకటసుబ్బయ్య చిన్న తనము నుండి మంచి మృదు స్వభావి, మంచి స్నేహశీలి, ఉదారమైన మనస్తత్వం, సామాజిక స్పృహకలిగిన వ్యక్తి, పేదల పట్ల సానుభూతి, దైవభక్తి కలిగినటువంటి వ్యక్తి కావడంతో అందరి మన్ననలను పొందుతూ అంచలంచెలుగా మండల స్థాయిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా, గౌరవ అధ్యక్షుడిగా మంచి మంచి పదవులు అనుభవించారు,ఆయన హయాంలోనే తర్లుపాడు బస్టాండ్ కేంద్రంలో పొట్టి శ్రీరాములు పార్క్ విగ్రహావిష్కరణ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో ఆయన ప్రజల మనిషిగా చనిపోవడంతో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు ఆయన అకాల మరణాన్ని ఎవరు జీరి?ంచుకోలేకపోతున్నారు. ఈయన మృతదేహాన్ని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి, మండల ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు జి.నరసింహులు, పెసల వెంకటేశ్వర్లు జి.శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డిలు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు డి . పెద్ద మీరా, పార్వతి రమేష్ రెడ్డిలు దేవి రెడ్డి వెలుగొండారెడ్డి, దేవిరెడ్డి భాస్కరరెడ్డి, అల్లూరయ్య, డి.కాశయ్య, వి.సత్యనారాయణరెడ్డి, శేషయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు ఆయన అంత్యక్రియలో పాల్గొన్నారు.

పేదలకు నివాస యోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

జగనన్న కాలనీ శంకుస్థాపనలో ఎమ్మెల్యే కేపీ వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రతి పేదవానికి నివాస యోగ్యం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఈదుపూర్ గ్రామంలో మార్కాపురం పట్టణ వాసులకు జగనన్న కాలనీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటికలను ముఖ్యమంత్రి సాకారం చేస్తున్నారని, అందులో భాగంగా మార్కాపురం, పొదిలి మున్సిపాలిటీల పరిధిలో 7 వేలకు పైగా నివాసాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ నిర్మాణ పనులు సంవత్సర కాలంలో పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అందుకు అనుగుణంగా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి అటు అధికారులను ఇటు గృహ నిర్మాణ కాంట్రాక్టు సంస్థ అయిన జెఎస్ఆర్ ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళి క్రిష్ణ, వైస్ చైర్మన్ ఎస్ కె.ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరి కుమార్, డిఇ ఎస్ కె.సుభాని, హౌసింగ్ డిఇ పవన్ కుమార్, మండల వైసీపీ అధ్యక్షులు బొగ్గు రవి చెన్నారెడ్డి, మున్సిపల్ కో అప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ దారివేముల హర్షిత బాబీ, బుస్సెట్టి నాగేశ్వరరావు, ఎం. సిరాజ్ భేగ్, కొత్త క్రిష్ణ, వైసీపీ నాయకులు గుంటక చెన్నారెడ్డి, పట్టణ వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కాల్వ దుర్గ, ఇడుపురు పంచాయతీ సర్పంచ్ వెన్నా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమమే జగనన్న సంకల్పం

దళిత సేన పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : దళితుల సంక్షేమ మే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని జడ్పిటిసి సభ్యులు అక్కి దాసరి ఏడుకొండలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొనకనమిట్లలో జగనన్న దళిత సేన పర్యటన ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన మార్కాపురంలో జరిగే దళిత సేన సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో దళిత్ సోదరులు హాజరు కావాలన్నారు. 2024 ఎన్నికల్లో మరల జగనన్ననే ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిని కూడా మరల ఎమ్మెల్యేను చేసేందుకు ప్రతి దళిత కార్యకర్త సైనికుల పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న దళిత సేన రాష్ట్ర కన్వీనర్‌రెడ్డి పోగు గురవయ్య కో కన్వీనర్ ఏ కిషోర్ కుమార్ రాష్ట్ర నాయకులు సతీష్ జిల్లా కన్వీనర్ రోజ్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బూదాల తామస్ పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పూర్తిస్థాయి వాడుకలోకి తీసుకురావాలి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం టంగుటూరు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రోడ్ల పైన, మురుగు నీటి కాలువల్లో మురుగు నీరు తొలగించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలలో గ్రామ నాయకులు, ముఖ్యంగా గ్రామ ప్రజలు అవగాహనతో ఉండేలా చూడాలని, తదుపరి గ్రామంలోని స్వపక్ షెడ్ నందు వర్మీ తయారీని పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని, రోడ్ల వెంట, వీధులలో చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు తొలిగించాలని, షెడ్‌కి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్నీ స్వపక్ షెడ్‌ల దగ్గర అవసరమైన నాడెప్ తొట్లు నిర్మించడానికి అంచనాలు తయారు చేయవలసిందిగా మండల ఏపీఎం సుభాషిణికి సూచనలు జారిచేశారు. తయారైన వర్మీని 1కేజీ/ 5కేజీ/ 10 కేజీ చొప్పున ప్యాకెట్లుగా తయారు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి క్లాప్ మిత్రల వేతనాలు చెల్లించాలని మరియు విద్యుత్ వినియోగ చార్జీల బకాయిలు త్వరగా చెల్లించాలని, అలాగే ఇంటి పన్ను వసూలు డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విస్తరణాధికారి జగదీశ్ బాబు, సర్పంచ్ మద్దిరాల మమత పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిలకలూరిపేట మాజీ రోటరీ ప్రెసిడెంట్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోటకూర సత్య నారాయణ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అల్లూరి జయహే కార్యక్రమం యద్దనపూడి జడ్పీ హైస్కూల్లో డి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ఆయన విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించారని అన్నారు. అల్లూరి సీతారామరాజు గురించి వివరించారు. విద్యార్థులకు క్విజ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. రోటరీ ప్రెసిడెంట్ కొర్రపాటి కాజారావు ఎలెక్ట్ ఏజి ఇంటూరి ఆంజనేయులు గ్రామ వికాస్ డైరెక్టర్ లింగ ఆంజనేయులు ఏరియా యూత్ చైర్మన్ రావి అంకమ్మ చౌదరి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారిణి

విశాలాంధ్ర-తాళ్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరిచే ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైద్యాధికారిణి డాక్టర్ ఎస్‌కె ఖాదర్ మస్తాన్ బి అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం నందు గురువారం ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి ఖాదర్ మస్తాన్ బి మాట్లాడుతూ లెప్రసి పై ప్రత్యేక కార్యక్రమం నవంబర్ 15వ తేదీ నుండి డిసెంబర్ 5 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా ఆశ వాలంటీర్లు తమ పరిధిలో కుష్టు తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు రెఫర్ చేయవలసి ఉంటుందని ఆమె తెలిపారు. అదేవిధంగా నవంబర్ 12వ తేదీ నుండి డిసెంబర్ 28వ తేదీ వరకు సాన్స్ కార్యక్రమంలో భాగంగా ఆశ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి న్యూమోనియాతో బాధపడుతున్న వారిని గుర్తించి వారిని కూడా ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారికి రిఫర్ చేయవలసి ఉంటుందని ఆమె తెలిపారు. దగ్గు, జలుబు అత్యధికంగా ఉండడం, ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం, అధిక జ్వరం తదితర లక్షణాలు ఉంటే గుర్తించి అది న్యూమోనియా లక్షణాలుగా భావించి రిఫర్ చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వైద్య సహాయ సిబ్బంది, ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పామూరు : మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో ఈ నెల 13వ తేదీన కనిగిరిలోని ఉగ్ర నరసింహారెడ్డి క్యాంపు కార్యాలయంలో (అమరావతి గ్రౌండ్) నిర్వహించు ఉచిత మెగా వైద్య శిబిరమును విజయవంతం చేయాలని మండల టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరిలు ఆదుచుమల్లి ప్రభాకర్ చౌదరిలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ కంటి వైద్య శిబిరంలో పరీక్షించి అవసరమైన వారికి గుంటూరు శంకర్ నేత్రాలయంలో ఉచితంగా ఆపరేషన్లు చేయించబడును. ఈ అవకాశం ను సద్వినియోగించుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలో మండల అధ్యక్షులు మన్నం రమణయ్య, గుంటుపల్లి శ్రీనివాసులు, టి వి కే సుబ్బారావు, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగరాజు కుంటలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని నాగ రాజు కుంట గ్రామంలో మార్కాపురంఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నయా లేదని అడిగి తెలుసుకున్నారు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ ఎం మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు మండల వైకాపా కన్వీనర్ మోరశంకర్ రెడ్డి మాజీ కన్వీనర్ రాచమల్ల వెంకట్రాంరెడ్డి నాగరాజు గుంట ఎంపీటీసీ సభ్యురాలు కామసానిభారతి నాయకులు కామసాని వెంకటేశ్వర రెడ్డి కామసాని శేసిరెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు పలువురు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు కామసాని భారతి నాయకులు కామసాని వెంకటేశ్వర రెడ్డి, శశి రెడ్డిలు ప్రజా ప్రతినిధులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ప్రభుత్వాసుపత్రికి సరిపడా సిబ్బందిని నియమించండి

విశాలాంధ్ర-చీరాల : చీరాల ఏరియా ఆసుపత్రికి సరిపడా సిబ్బంది లేరని, తగిన సిబ్బందిని నియమించాలని, ప్రధాన విభాగాలైన కంటి, పేతాలజీ విభాగాలలో సరైన సర్జన్లు లేకపోవటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎమర్జెన్సీలో అంబులెన్స్‌లు ఉన్నప్పటికీ డ్రైవర్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి సభ్యులు అన్నారు. చీరాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి సిబ్బందిని నియమించి, అన్నివసతులు కల్పించాలని చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి సభ్యులు చీరాల ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ సాధన సమితి సభ్యులు జిలాని, పందిటి రామస్వామి మాట్లాడుతూ ప్రజలకు సరిపడా వీల్చైర్లు, స్ట్రక్చర్‌లు, కొన్ని రకాల మందులు లేవని, ఒపి సమయం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకని,ఏ రోజు ఏ డాక్టర్ అందుబాటులో ఉంటారో సూచి బోర్డులు లేక ఆసుపత్రి అంతా గందరగోళంగా ఉందని డ్యూటీ డాక్టర్‌లను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు,శీలం రవి,జయరామిరెడ్డి పాల్గొన్నారు.

కాలుష్యాన్ని నివారించాలి : డాక్టర్ సింధుజ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యాలయ ఆవరణలో డాక్టర్ జెవి సింధుజ ఆధ్వర్యంలో పచ్చదనం, పర్యావరణం, కాలుష్య నివారణ కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సింధుజతో పాటు పలువురు అధికారులు మొక్కలు నాటారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ సింధుజ మాట్లాడుతూ పచ్చని చెట్లు దేశ ప్రగతికి మెట్లు అన్నారు. మొక్కలు మంచి ఆక్సిజన్‌ను ఇస్తాయని, వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తాయని, ఇలాంటి చెట్లు గ్రామానికి ఎంతో శ్రేయస్కరమని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్ల ముంగిట్లలో మంచి ఆక్సిజన్ ఇచ్చే చెట్లు నాటుకోవాలని అన్నారు. యునాని వైద్యాధికారిని బి.ప్రతిభ, సీనియర్ స్టాఫ్ హెడ్ నర్స్ ఎస్ ఎన్ విజయకుమారి, సీహెచ్‌ఓ జె తులసి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ కే నగేష్, మెడికల్ ఫార్మసిస్ట్ జె రవికిరణ్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం అధిక సంఖ్యలో భక్తుల కోలాహలం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయ పూజారి సాయిరాం ఉదయము నుండి కాకడ హారతి తదితర ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వివిధ గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నైవేద్యాలతో సాయిబాబా వారి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. కొత్తపాలెం గ్రామానికి చెందిన సాయి భక్తులు దేవాలయంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అపె ఆటో క్లాసిక్ 435 సీసీ నూతన వాహన ఆవిష్కరణ

నూతన వాహన కస్టమర్లకు తాళాలు అందిస్తున్న శిద్దా సుధీర్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక విజన్ ఆటోమొబైల్స్ అపె షోరూం నుండు అపె ఆటో క్లాసిక్ 435సిసి నూతన వాహనాన్ని యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 9 మంది కష్టమర్లుకు వాహనాలను డెలివరీ చేశారు.ఈసందర్భంగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల విజన్ ఆటోమొబైల్స్ షోరూం అధినేత శ్రీకరి పూర్ణచంద్ మాట్లాడుతూ ఆటోకష్టమర్ల కోరిక మేరకు రోప్ పుల్లీ సహాయంతో స్టార్ట్ అయ్యే బిఎస్‌విఐ నూతన వాహనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేయటం జరిగిందన్నారు. సమీపంలోని విజన్ ఆటోమొబైల్స్ షోరూంలో నూతన వాహనాల కోసం బుకింగ్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త శివరాం,పొలినేని కిరణ్‌కుమార్, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగి భాస్కర్‌రెడ్డి మృతి

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు మేజర్ పంచాయితీలో పారిశుధ్య కార్మికులకు మేస్త్రీగా పనిచేస్తున్న సిద్ధవటం భాస్కర్‌రెడ్డి (51) గురువారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. పంచాయతీలో 25 సంవత్సరాలకు పైగా చిరు ఉద్యోగిగా పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డి వివాదాహితుడిగా పట్టణ ప్రజలకు సుపరిచితుడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డిలు భాస్కర్‌రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మట్టి ఖర్చులు కింద 20 వేల రూపాయలను భాస్కర్‌రెడ్డి తండ్రి తిరుపాలురెడ్డికి అందజేశారు. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి ఫోన్ ద్వారా భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భాస్కర్‌రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. మాజీ సర్పంచ్‌లు కావటి సుబ్బయ్య, సోమిశెట్టి వెంకట్ నారాయణ, మాజీ సింగల్ విండో చైర్మన్లు బైరెడ్డి జయరామిరెడ్డి, చల్లా సుబ్బారావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, పంచాయతీ వార్డు సభ్యులు జిలాని, యం.ఎయిటీ రసూల్ తదితరులు భాస్కర్‌రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు.

దివ్యాంగుల పాఠశాలకు బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-రాచర్ల : సామాజిక సేవా కార్యకర్త ఉలాపు శంకర్ నాయుడు సహకారంతో రాచర్ల మండల జనసేన నాయకులు ముఖ్య అతిదులుగా పాల్గొని, గిద్దలూరు మానసిక దివ్యాంగుల పాఠశాలకు 50 కేజీల బియ్యం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు, లంకా జనార్ధన్, వేసపోగు చిన్న,గురు శేఖర్, ఏలం పుల్లారావు, జె.పి చెరువు ముఖ్య నాయకులు రఫి పాల్గొన్నారు. మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ గోపాల్‌రెడ్డి జనసేనపార్టీ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా దుస్తులు అందజేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈదర గ్రామంలో ఈ నెల 11,12,13వ తేదీల్లో జరిగే 55వ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రకాశం జిల్లా జట్లకు క్రీడా దుస్తులను దాతల సహకారంతో బహుకరించారు. కోకో సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, కోకో సంఘం జిల్లా కార్యదర్శి భవనం కాశీ విశ్వనాథరెడ్డి. కోకో కోచ్ డి లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పురుషుల జట్టుకు ఇరుగుల శేశిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇరుగుల కొండారెడ్డి 50వేల రూపాయల విలువ గల క్రీడా దుస్తులను బహుకరించారు. మహిళల జట్టుకు శ్రీ సర్వసతి విద్యాసంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి బహుకరించారు. రెండు జట్లకు స్థానిక హైస్కూల్‌లో గురువారం ప్రధానోపాధ్యాయుడు ఏ సుబ్బారావు అధ్యక్షతన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అబ్బని అంజిరెడ్డి, మేనేజర్ శ్రీనివాసరావు, కోకో కోచ్ ఎర్రబోలు శ్రీనివాసరెడ్డి, కే లక్ష్మణరావు, బండి వెంకటరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దర్శి : ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి పదవి చేపట్టినప్పటి నాటి నుండి విద్య, వైద్యం, వ్యవసాయంలో పెను మార్పులు తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు తీసుకొచ్చారన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడేందుకే ఈ అర్బన్ క్లినిక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందనీ ఆయన తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు దీటుగా అర్బన్ క్లినిక్ లో వైద్య సదుపాయాలు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే మద్దిశెట్టి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి రవీంద్ర, దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వైవి సుబ్బయ్య,దర్శి ఎంపీపీ, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సాని కొమ్ము తిరుపతిరెడ్డి, వేమిరెడ్డి చెన్నారెడ్డి, సైదా, సర్పంచ్ విజయ్, కౌన్సిలర్లు రెడ్డి, మోహన్‌రెడ్డి, బాబు మాజీ ఏఎంసీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సాలో ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు : నవయుగ ఫౌండేషన్ ఆధ్వర్యం లో బుధవారం స్థానిక సెయింట్ థెరిస్సా హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు హెల్త్ అండ్ ఫిట్నెస్ మీద అవగాహన కార్యక్రమం జరిగింది.కిమ్స్ హాస్పిటల్,ఒంగోలు వారి సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిభిరంలో స్కూలు విద్యార్థులతో పాటు చుట్టుపక్కల ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ ,కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ జేశారు.ముఖ్య అతిదిగా పాల్గొన్న స్కూలు పూర్విద్యార్థుల సంఘం నాయకులు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మానవసేవలోనే మానవత్వం ఉందన్నారు. పవిత్ర బైబిలులో చెప్పబడిన ప్రేమ,శాంతి,కరుణలు సమాజ సేవ ద్వారా లభిస్తాయని,ఈ ట్రస్టు ఈ మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా హాజరైన స్కూల్ కరస్పాండంట్ ఫాదర్ డి.ఎస్.పాల్ మాట్లాడుతూ నవయుగ ట్రస్టు వారు గత కొన్నేళ్లుగా సేవాభావంతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నవ యుగ ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మినేని మస్తాన్ చౌదరి,హెడ్ మాస్టర్ బొంతు ఆనందరావు,అడుసుమల్లి వెంకటరావు,కిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ రామాం జనేయులు, గుప్తా,డా.నాగ తేజశ్విని,కెమెరామెన్ రాంజీ, స్కూల్ విద్యార్థులు, కిమ్స్ స్టాఫ్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

'క్విస్'లో ఇండస్ట్రియల్ రోబోటిక్స్ వర్క్ షాప్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇండస్ట్రియల్ రోబోటిక్స్ వర్క్ షాప్‌ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 120 మంది ఏఆర్పి ఇంటర్న్‌షిప్ విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్ఎస్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఆటోమిషన్ న్యూమాటిక్ కంట్రోల్, రోబోట్ ప్రోగ్రాం చేయించారు అని తెలిపారు. రోబోటిక్స్ ఆటోమిషన్ ప్రతి విద్యార్థి నేర్చుకోవాలన్నారు. దీని ద్వారా పరిశ్రమలలో మంచి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండన్నారు. ఇతర దేశాలలోనూ పెద్ద ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని క్విస్ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్ఎస్ కళ్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఇండస్ట్రియల్ రోబోటిక్స్ వర్క్ షాప్ లో కీస్ హైస్కూల్ విద్యార్థులకి కూడా అవకాశం కలిపించారు.ఫియ్యూచర్ లో రోబోటిక్స్ వల్ల వచ్చు ఉద్యోగ అవకాశాల గురుంచి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి హనుమంతరావు. కోఆర్డినేటర్ డాక్టర్ బుజ్జి బాబు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-చిలకలూ రిపేట : ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని చిలకలూరిపేట ఏరియా ఏఐటీయూసీ అధ్య క్షులు కామ్రేడ్ పేలూరి రామారావు కోరారు. గురువారం ఏఐటీయూసీ అను బంధ ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని అల్లూరి సీతారా మరాజు విగ్రహం వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు.

సూక్ష్మ మెళకువలతో అనవసర ఖర్చును నివారించవచ్చు

విశాలాంధ్ర-తాళ్లూరు : పోషక లోపాలను గుర్తించగలిగితే సూక్ష్మ మెలకువలతో అనవసరపు ఖర్చు నివారించుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం ఆయన లక్కవరం గ్రామంలో పలు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కలలో వచ్చే పలు పోషక లోపాలను గుర్తించగలిగితే దాని నుండి ఏర్పడే తెగుళ్ళ నివారణకు తగిన ప్రయత్నాలు చేయవచ్చని ఆయన తెలిపారు. రైతులు దీని కొరకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని సూచించారు. నత్రజని, భాస్వరం, పొటాష్, లాంటి పోషక లోపాల వల్ల ఆకులలో రంగులు మారడం జరుగుతుందని ఆయన తెలిపారు. మెగ్నీషియం, మాలిబ్డినం, జింకు, రాగి, మాంగనీసు, ఇనుము లాంటి పోషక లోపాల వల్ల మొక్కలోని మధ్య ఆకులు రంగు మారుతూ ఉంటుందని తెలిపారు. గంధకం, బోరాను, కాల్షియం తదితర పోషక లోపాల వల్ల కొమ్మలు, మొక్కల చివరి భాగం, లేత ఆకులు, పూత, కాయలు, కంకులు, రంగు మారే దశకు చేరుకుంటాయని తెలిపారు. ఇలాంటి చిన్న చిన్న లక్షణాలను గుర్తించి లోపాలకు కారణమైన పోషకాలను అందించినట్లయితే మొక్కలు సమృద్ధిగా పెరిగి వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

చెన్నారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో బాదుడే బాదుడు

- వైఎస్సార్ ప్రభుత్వంపై తిరుగుబాటు
- మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కార్యకర్తల ర్యాలీ

విశాలాంధ్ర-తర్లుపాడు : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ముఖ్య జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత మొదలైందని మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెన్నారెడ్డి పల్లెలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి మరియు ఆ గ్రామ నాయకులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో చెప్పిన మాటలకు, ప్రస్తుతం ఆయన అమలు చేస్తున్న పనులకు ఎక్కడ పొంతనలేదని ఎద్దేవా చేశారు, నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధి లేక, వ్యవసాయకార్మికులకు ఉపాధి పనులు లేక ప్రతి ఒక్క పేదలు ఇతర రాష్ట్రాలకు వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, ఇసుక, సిమెంటు, ఇనుము, కంకర, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతుంటే,సామాన్య ప్రజలు ఎలా జీవిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రతి ఒక్క ఓటర్ మహాశయుడు ఏ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి చెందిందో అందరూ ఆలోచించాల్సిన ఆవశ్యకత ఆసన్నమైంది అన్నారు. ఈ ప్రభుత్వంలో దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ కేసులు, సోషల్ మీడియా గొంతును నొక్కడం, భూ కబ్జాలు తప్ప మరి ఏమి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మండల యూనిట్ క్లస్టర్ కుందూరు కాశిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చ నూతల గోపినాథ్ చౌదరి, మండల యూనిట్ క్లస్టర్ సాదం వీరయ్య, మండల మాజీ ఎంపీపీ పులివెందుల ఏసుదాసు, తిమోతి, కుందురు పెద్ద సత్యనారాయణరెడ్డి, మండల టీడిపి యూత్ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, నంబుల లక్ష్మయ్య తాడి చలమారెడ్డి, చిట్టిబాబు, కోటపాట వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్.కె ఖాదర్బాషా, ఈర్ల వెంకటయ్య, గౌతకట్ల సుబ్బయ్య తర్లు పాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం కోసం కలసి పనిచేద్దాం

విశాలాంధ్ర-చీరాల : దళిత క్రైస్తవులు అంబేద్కర్ ఆలోచన విధానంలో ప్రజావేదికతో కలసి పనిచేస్తే బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య క్రిస్టియన్ జెఏసి,ప్రజా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులు,అంబేద్కర్ ఇజం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం పలువురు వక్తలు మాట్లాడుతూ భోదించు సమీకరించు పోరాడు నినాదంతో అంబేద్కర్ దేశంలోని కుల సమస్యలపై పోరాటం చేసారని కానీ ఈ సూత్రం ఏసుక్రీస్తు ఏనాడో సమీకరించి భోదించి సిలువ వేయబడ్డాడని అన్నారు. దేశంలో క్రైస్తవ మతాన్ని ఎక్కువగా ఎస్సిలు అవలంభిస్తారని,ఎస్సిలు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారికి వచ్చే రిజర్వేషన్లు రద్దు చేయాలని సోకల్డ్ రాజకీయ నాయకులు కుట్ర పూరితంగా మెమో1998 మెమో తెచ్చారని అదే అగ్ర వరా?లకు చెందిన వారు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారిపై ఎటువంటి చర్యలు తీసుకోరని అన్నారు. ఈ రాష్ట్రంలో కానీ,దేశంలో కానీ ఎస్సిలను ప్రభుత్వాలు వేధింపులకు గురి చేస్తుంటాయని అంబేద్కర్ చెప్పినట్లుగా మన ఓటు మనం వేసుకుంటే రాజ్యాధికారం వస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఎస్సిలలో ఉన్న క్రైస్తవులు మన ఓటు మనం వేసుకునే విధంగా ఎస్సిలకు అవగాహన కల్పించాలని ఈ ప్రభుత్వాలకు మన శక్తిని నిరూపించాలని అన్నారు. తదనంతరం ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం ఆధ్వర్యంలో ఆంధ్ర ఐక్య క్రిస్టియన్ జెఏసి బాపట్ల జిల్లా కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ చైర్మన్‌గా పాస్టర్ మోపర్తి జాన్, అధ్యక్షులుగా పాస్టర్ పీటర్ రమేష్,ఉపాధ్యక్షులుగా ఎన్ ఏసోబు, కార్యదర్శులుగా ఏసుబాబు, స్టాలిన్ మరో డెభైమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రమేష్, పులిపాటి రవి, నీలం శామ్యూల్ మోజెస్, దేవరపల్లి రంగారావు, వందమందికి పైగా చీరాల ఏరియా పాస్టర్లు పాల్గొన్నారు.

ఏపీలో మద్యం మాఫియాపై విచారణ చేపట్టాలి

టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర-మార్టూరు : ఢిల్లీ లిక్కర్ స్కామ్ పై ఈడి, సిబిఐ విచారణ చేస్తుందో అలాగే ఆంధ్రప్రదేశ్లో గత 40 నెలలుగా జరుగుతున్న అక్రమ మద్యం మాఫియాపై సమగ్ర విచారణ చేపట్టాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ పెద్దల హస్తంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా మద్యం మాఫియా సాగుతుందన్నారు. అక్రమ సంపాదన ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కొనసాగుతున్న ఈ దందాపై తక్షణమే విచారణ చేపట్టాలన్నారు. ఢిల్లీ స్కామ్‌లో నిందితులుగా ఉన్న కంపెనీలకు చెందిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్లో అక్రమ మాఫియాలో ప్రధాన సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన అరబిందో ఫార్మా ఎండి శరత్‌చంద్రారెడ్డిని అరెస్టు చేశారన్నారు. అరబిందో ఎం ఫార్మ కంపెనీలో సిఎఫ్ఓగా ఉన్న శ్రీనివాస్ అనే వ్యక్తి ఆడాన్ డిస్టరీ పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం వ్యాపారం సాగిస్తున్నారన్నారని పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డి అరెస్టుతో ఆంధ్రప్రదేశ్లో మద్యం సామ్రాజ్యాన్ని విస్తరించిన వ్యక్తి, మద్యం మాఫియాకు ప్రధాన సూత్రధారని తేటతెల్లమైందన్నారు. దేశవ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వ పెద్దలు అక్రమ మద్యం వ్యాపారాన్ని విస్తరిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మద్యం మాఫియా పై సిబిఐ ఈడి విచారణ చేపట్టాలన్నారు. ఢిల్లీ తరహాలో ఆంధ్రప్రదేశ్లో సైతం వైసిపి పెద్దల కనుసన్నల్లో అక్రమ మద్యం వ్యాపారం సాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఈ అక్రమ మాఫియా వ్యక్తులను అరెస్టు చేయాలన్నారు. వైసిపి పెద్దలు ప్రభుత్వాన్ని నమ్ముకున్న వ్యక్తులు, అధికారులతో, వ్యాపారులతో తప్పులు చేయించి మళ్లీ క్విడ్ ప్రోకో 2కి తెరతిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో వీరందర్నీ ప్రభుత్వం జైలు పాలు చేస్తుందన్నారు. దేశంలో ఒక సంచలన ఘటనగా ఈ అక్రమ మాఫియా దందా మిగిలనుందన్నారు. మద్య పాన నిషేదంపై గొప్పలు చెప్పే జగన్ రెడ్డి ఈ అరెస్ట్ ల వ్యవహారంపై ప్రజలకు, ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో మద్యం మాఫియా చెలరేగిపోతుందన్నారు. అక్రమ మద్యం దందాలో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో అంచెలంచెలుగా మద్యపాన నిషేదం చెస్తానని మాయమాటలు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక అంచెలంచెలుగా మద్యం మాఫియాను పెంచి పోషిస్తున్నా రన్నారు. జగన్‌రెడ్డి మద్యం మాఫియాకు మహిళల మాంగల్యాలు తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెలరేగి పోతున్న మద్యం మాఫియాపై ఢిల్లీ తరహా విచారణ చేపట్టి నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికులపై మొండి వైఖరి వీడాలి

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ అవలంబిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలు, ఉద్యోగుల పట్ల అను చిత ధోరణి, అక్రమ పనిష్మెంట్లు, నిరంకుశ వైఖరికి నిరసనగా ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రెండవ రోజు గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పాపయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ డిపో మేనేజర్ సత్వరమే స్పందించి చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించి కార్మికులలో నెలకొన్న అసంతృప్తి తొలగించాలని కోరారు. డిపో అధ్యక్షులు ఇంచార్జ్ సెక్రటరీ డిజీ విన్సెంట్ మాట్లాడుతూ అక్రమ పనిష్మెంట్లు రద్దు చేయాలని, డిపో అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు గుమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిపో మేనేజర్ యూనియన్ పక్షపాత వైఖరికి, మొండి వైఖరికి నిరసన తెలుపుతూ వెంటనే డిపో సమస్యల పట్ల చర్చలు జరిపి పరిష్కారం చూపాలని లేనిచో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలకు డిపో మేనేజర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డిపో జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు మరియు బాబురావు శివ నాయక్, లక్ష్మణ బాబు, రాంబాబు, శివనాగేశ్వరరావు, ఈపూరు వెంకటేశ్వర్లు, ఎస్ఎం రాజా, చంద్రబాబు వైపి రాజా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-నూజెండ్ల : పారదర్శకంగా అవినీతికి తావులేకుండా, కులం, మతం, వర్గం, పార్టీలకతీతంగా, పారదర్శకంగా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంకల్పమని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని అప్పాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి గడప వద్దే సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీ నుంచి అడ్డంకులు ఎదురవుతున్నా ఎక్కడా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగుతోందన్నారు. అందరికీ మంచి జరగాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన ఉన్నారు. సర్పంచ్ కె.రోజా రాణి, ఎంపీటీసీ గాదె సుభాషిని, ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జడ్పీటీసీ జడ్డా సుబ్బులు రామయ్య, మండల కార్యదర్శి నక్కా నాగిరెడ్డి, నూజెండ్ల సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, వైసీపీ నాయకులు గంధం బాలరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత స్పీచ్ థెరపీ, వినికిడి పరీక్షల వారోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : ఈ నెల 13నుంచి 20వ తేదీ వరకు ఉచిత స్పీచ్ థెరపి, వినికిడి పరీక్షల వారోత్సవం స్థానిక కొత్తపేట భగత్ సింగ్ బొమ్మ వద్ద గల సాయి స్వర్ణ కాంప్లెక్స్‌లో గల మై వాయిస్ మల్టీ రిహాబిలిటేషన్ కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, స్పీచ్ థెరపిస్ట్ రెబ్బ మోహన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మాటలు ఆలస్యం, వినికిడి సమస్య, ఆటిజం, ఏడీహెచ్‌డీ, ప్రవర్తన లోపం, చదువులో లోపం గల పిల్లలకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తాన్నారు.

జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణం అమరావతి స్కూల్లో జన విజ్ఞాన వేదిక గుంటూరు జిల్లా 17వ మహాసభల కరపత్రాలను జన విజ్ఞాన వేదిక సత్తెనపల్లి పట్టణ అధ్య క్షులు, న్యాయవాది ఏడుకొండలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బత్తుల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 13న సత్తెనపల్లి అమ రావతి స్కూల్‌లో 17వ మహాసభలు జరుగుతాయన్నారు. మెరుగైన సమాజ స్థాపనకు తమ వంతు సహాయ సహకారాలు అందించదలచు కున్నవారు జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరవచ్చన్నారు.

పేదలను దోచేస్తున్న జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర-బొల్లాపల్లి : వైసీపీ పాలనలో నిత్యవసర వస్తువులతో పాటు అన్ని రకాల ధరలు పెరిగి ప్రజలకు బతుకు భారమైందని మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనే యులు దుయ్యబట్టారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా వినుకొండ మండలంలోని కొప్పుకొండ తండా, గణేష్ని పాలెం గ్రామలలో జీవీ హాజరై ఇంటింటికి తిరిగి రాష్ట్రంలో కొన సాగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్, నిత్యవసర వస్తువులు, ఆర్టీసీ చార్జీలపై బాదుడే బాదుడు మారిందని, ఇసుక కొరత సృష్టించి దోచుకుంటున్నారని విమర్శించారు. రైతులు, కౌలు రైతులను ఆదుకోక పోవడంతో వారు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు.

జలదిగ్బంధంలో విఠలేశ్వర నగర్ కాలనీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ప్రభుత్వాలు మారుతున్న తమ కష్టాలు మాత్రం తీరడంలేదు. తాము అధికారం లోకి వస్తే కాలనీని అభివృద్ధి చేస్తామని ఎన్నికల సమయంలో నాయకులు చేస్తున్న వాగ్దానాలు గాలిలో కలసి పోతున్నాయి. దశాబ్ధాల తరబడి కాలనీ అభివృద్ధికి నోచుకోక నిత్యం అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులోని నివేశన స్థలాలు లేక అద్దే గృహాలలోను, రహదారి వెంబడి పూరి గుడి పాకలు నిర్మించుకుని జీవిన సాగిస్తున్న నిరు పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా 1998లో అప్పటి ప్రభుత్వం స్థానిక విఠలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన 6.88 ఎకరాల మాగాణి భూములను 182 మంది లబ్దిదారులకు నివేశన స్థలాలను పంపిణీ చేసింది. స్థలాలు మంజూరు చేసి రెండున్నర దశాబ్ధాలు కావస్తున్న పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగకపోవడంతో కాలనీ వాసులు నిత్యం కష్టాలు ఎదుర్కొంటునే ఉన్నారు. గత ప్రభుత్వం కాలనీలో వీది దీపాలు, మంచినీటి వసతులను కల్పించడం జరిగింది. పూర్తి స్థాయిలో రహదారులు అభివృద్ధి చెందకపోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు కాలనీ జలదిగ్బంధానికి గురవుతుంది. అంతేకాక కాలనీని ఆనుకుని వెల్లటూరు ఛానల్ ఉండడంతో కాలువలో పంట నీరు ఉధృతంగా ప్రవహిస్తునప్పుడల్లా కాలనీని పంట నీరుతో ముంచెతుతుంది. కాలనీలో డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో కాలువలో నీరు గృహాలను చుట్టుముట్టి రోడ్లపై తిష్టవేస్తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో రహదారులపై ఎట్టు చూసిన నీరు నిలిచి ఉన్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. నీటిలో పాములు, విషపురుగులు తిరుగుతున్నాయని చిన్నారులు బడికి వెళ్ళాలంటే భయపడుతున్నారంటూన్నారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు కోతకు గురి కాబడిన ప్రాంతంలో మట్టిని నింపి కట్టపై ముళ్ళ కంపను అడ్డుగా వేసి చేతులు దులుపుకున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాలనీలో నీరు పోయేందుకు డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నప్పటికి ఫలితం లేదని కాలని వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి విఠలేశ్వరనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఆ విషయమై ఇరిగేషన్ ఎఈ కె. రవిబాబును వివరణ కోరగా నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్న కారణంగా కాలువలో నీరు దిగువకు సరఫరా కావడంలో కొంత ఇబ్బందులు తలెత్తాయని దీని కారణంగానే కాలువ కట్ట కోతకు గురికాబడి కాలనీలోకి నీరు ప్రవేశించిందని తర్వలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు.

ఘనంగా చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జయంతి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మునుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసి, తొలి తెలుగు శబ్దకోశమును పరిష్కరించి ప్రచురించిన మహనీయులు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా క్షేత్రలక్ష్మి పద్య కావ్యం, పల్నాటి యుద్ధం నేపథ్యంగా పల్నాటి వీరచరితము మొదలగు వానిని రచించిన కవిబ్రహ్మ ఏటుకూరి వెంకట నరసయ్య వర్ధంతిని, తెలుగు నవలా ప్రపంచంలో విజయవంతమైన, ప్రయోగాత్మక నవల అల్పజీవి రచయిత, నటుడు రావిశాస్త్రి వర్ధంతిని జరిపి వారి ఘనతను వక్తలు శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి, శ్రీనివాసరెడ్డి, రఫీ పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల ఇష్టారాజ్యం

- నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు
- అనుమతులు అంతంత మాత్రమే
- కార్పొరేట్ వైద్యం పేరుతో వేలల్లో ఫీజులు
- కొరడా ఝుళిపించేందుకు సిద్ధమైన వైద్య ఆరోగ్య శాఖ

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : జిల్లాలోని పలు ప్రయివేటు ఆసుపత్రులు వేలకు వేల రూపాయలు ప్యాకేజీ రూపంలో రోగుల వద్ద డబ్బులు దండు కుంటూ జలగల్ల పీడిస్తున్నారు. ఇలాంటి ఆసుపత్రులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిరంతర తనిఖీలు లేకపోవటంతో తమకు ఇష్టం వచ్చిన రీతిలో రోగుల నుండి ముక్కుపిండి ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఒకవేళ ఎవరైన అధికారి తనిఖీలకు వస్తే తమకున్న పలుకుబడితో మేనేజ్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. కానీ కొత్తగా ఏర్పడ్డ బాపట్ల జిల్లాలో తనిఖీ బృందం ఎక్కడ కనిపించటం లేదు. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న కొంతమంది వ్యక్తులు విచ్చల విడిగా ప్రవేటు ఆసుపత్రులు పెడుతూ అక్రమార్జనకు పాల్పడు తున్నారు. జిల్లా కేంద్రంలో పాటు అన్నీ మండలాల్లో దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. చాలా ప్రయివేటు అసుపత్రులు సరైన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. ఈ ప్రవేటు ఆసుపత్రుల్లో సరైన అర్హత లేకున్నా కొంతమంది ల్యాబ్ టెక్నీషీయన్‌గా, ఫార్మాసిస్టుగా విధులు నిర్వహిస్తున్నారు.

జిల్లాలో ఆసుపత్రుల తీరిది

జిల్లాలో 200 ప్రయివేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు ఉన్నాయి. పలు ఆసుపత్రులు నిబంధనలు గాలికి వదిలేశాయి. బయో మెడికల్ వ్యర్థాలు, కాలుష్య నియంత్రణ బోర్డు ధృవీకరణ పత్రాలు కూడా లేని పరిస్థితి. బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలిసి పడివేస్తున్నారు. కొన్నిచోట్ల ఇరుకు గదుల్లో తాత్కాలిక అనుమతులతో రోగులకు ఎలాంటి గాలి వెలుతురు లేని ప్రదేశాల్లో ఆసుపత్రులు నడుస్తున్నాయి. చాలా ఆసుపత్రుల్లో రోగులకు కనీస వసతులు కూడా లేవు. ఇరుకైన భవనాల్లో ఆసుపత్రులు నిర్వహిస్తూ అగ్నిమాపక నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.

ఆసుపత్రి ఏర్పాటుకు నిబంధనలు ఇవీ..

ఆసుపత్రికి నిర్వహణకు అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తప్పకుండా ఉండాలి. గ్రామల్లో అయితే పంచాయితీ నుంచి పట్టణాల్లో అయితే మున్సిపాలిటి నుంచి అమోదం లభించాలి. ఆసుపత్రి ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి క్లియరన్స్ ఉండాలి. పోలీసు శాఖ నుంచి అనుమతి కూడా ఉండాలి. ఎంబీబీఎస్ పట్టా పొందిన డాక్టర్ పేరుతో ఆసుపత్రి రిజిస్ట్రేషన్ జరగాలి. ఆసుపత్రి జనావాసాలకు దూరంగా ఉండాలి. ఆసుపత్రి చుట్టూ కాళీ స్థలం ఉండాలి. విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలి. దారి వెళుతురూ దారాళంగా వచ్చే విధంగా గదులు ఏర్పాటు చేసుకోవాలి. వైద్య రంగంతో సంబంధంతో లేని వ్యక్తులు నిర్వాహకులుగా ఉండ కూడదు. నిపుణులైన వైద్యులతో పాటు అన్నీ రకాల పరీక్షలకు సంబంధించి వైద్య పరికరాలు ఉండాలి.

తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటాం

విజయమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు ఆసుపత్రులపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగానే ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి. గడువు తీరిన, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులపై తనిఖీలు చేపడతాం.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గురువారం స్థానిక శివయ్య స్తూపం సెంటర్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ ఏరియా ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటోలు మోటార్ వాహనాలపై భారీగా జరిమానాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో మోటార్ వాహనాలపై పెండింగ్లో ఉన్న పోలీస్ ఈ చలానాలను రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న గోతులమయమైన రోడ్లను పక్కగా వేసి ప్రజల ప్రాణాలను రక్షణ కల్పించాలని, డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, విద్యుత్ ఇంటి పన్ను, చెత్త పనులను రద్దుచేసి ఆటో కార్మికులకు కుటుంబ సభ్యులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆటో మోటార్ వాహనాలపై పెంచిన గ్రీన్ టాక్స్ రోడ్డు టాక్స్ టోల్ ప్లాజా ఫీజులను రద్దు చేయాలని, సిఎన్జి గ్యాస్ ధరలను నియంత్రించాలని, ఫైనాన్స్ సిండికేట్ వ్యవస్థ కార్మికుల వద్ద నుండి వడ్డీలకు చక్ర వడ్డీలు వసూలు చేస్తున్న తీరుని అరికట్టాలని తదితర సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొండ్రముట్ల సుభాని, ఏ పవన్ కుమార్, ఆర్ వందనం , ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బి ఫ్రాన్సిస్, వెంకటేశ్వర్లు, ఏ రామారావు, జి రవీంద్రబాబు, పి రవికుమార్, ఎం మోజేష్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.